RNI NO : TELTEL/2023/89146

TELUGU DAILY

# శెనార్తి మీడియా

మన యాసే.. మన బలం

తెలుగు దినపత్రిక | సంపుటి :02 | సంచిక : 330 | శుక్రవారం 05 డిసెంబర్ 2025 | పేజీలు: 08 | వెల రూ.5

PUBLISHED FROM : KARIMNAGAR : CIRCULATED TO : ADILABAD, WARANGAL, NIZAMABAD, HYDERABAD,KHAMAM, NALGONDA, MAHBUBNAGAR,MEDAK, RANGAREDDY

రిపోర్టర్లు కావలెను

జర్నలిజంలో ఆసక్తి ఉన్నవారికి

శెనార్తి మీడియా

ఆహ్వానం పలుకుతుంది

తెలుగు రాష్ట్రాలలో జిల్లా, నియోజకవర్గ, మండల స్థాయిలో రిపోర్టర్లుగా పని చేసేందుకు ఆసక్తి, అనుభవం ఉన్నవారు ఈ క్రింది నంబర్లలలో సంప్రదించగలరు.

PRESS

77309 83966 98491 98098 9391343644



## ఆదిలాబాద్‌లో ఎయిర్‌పోర్టు నిర్మిస్తా

# పరిశ్రమలు రప్పిస్తా

- యూనివర్సిటీ ఏర్పాటుకు తక్షణ హామీ
- సిమెంట్ పరిశ్రమను తెరిపించి యువతకు ఉద్యోగాలు
- ఆదిలాబాద్ పర్యటనలో సీఎం రేవంత్ వెల్లడి
- రూ.18.7 కోట్ల విలువైన అభివృద్ధి పనులకు శంకుస్థాపన



**ఆదిలాబాద్, డిసెంబరు 4:**

ఆదిలాబాద్ జిల్లాకు సీ ఎం రేవంత్‌రెడ్డి వరాల జల్లు ప్రకటించారు. ఎయి ర్‌పోర్టు, యూనివర్సిటీ, తుమ్మడిహట్టి ద్వారా నీ ళ్లు తీసుకొచ్చే బాధ్యత తనలదని ప్రకటించారు. ఈ క్రమంలో ఎయిర్‌పోర్టుపై రేవంత్‌రెడ్డి కీలక ప్రకటన చేశారు. ఏడాదిలోపు ఆదిలాబాద్‌లో ఎయిర్‌పోర్టు పనులు ప్రారంభిస్తామని వ్యాఖ్యానిం చారు. వరంగల్‌తో పాటు ఆదిలాబాద్‌కు అన్ని ర కాల వసతులతో కూడిన ఎయిర్‌పోర్టు ఉండాల్సిం దేనని సంబంధిత అధికారులను ఆదేశించారు. ఇక్కడ ఎయిర్‌పోర్టు వస్తే ఆదిలాబాద్‌కు పరిశ్రమలు వస్తాయని పేర్కొన్నారు సీఎం రేవంత్‌రెడ్డి. ఎర్రబస్సే కాదని.. ఆదిలాబాద్‌కు ఎయిర్ బస్సు కూడా తీ సుకువస్తామని చెప్పుకొచ్చారు. ఆదిలాబాద్‌లో సీఎం పర్యటించారు.

మిగతా 2 లో

# వెల్కమ్ పుతిన్‌జీ




న్యూఢిల్లీ, డిసెంబరు 4: రష్యా అధ్యక్షుడు పుతిన్ భారత్‌కు చేరుకున్నారు. దిల్లీ సమీపంలోని ఎయిర్‌ఫోర్స్ స్టేషన్‌లో దిగిన ఆయనకు ప్రధాని మోదీ స్వయంగా స్వాగతం పలికారు. అనంతరం అక్కడి నుంచి ఇద్దరు నేతలు ఒకే కారులో ప్రధాని అధికారిక నివాసానికి ప్రయాణమయ్యారు. ఉక్రెయిన్ యుద్ధం ప్రారంభమైన తర్వాత తొలిసారిగా రెండు రోజుల పాటు ఇండియా పర్యటనకు వచ్చారు.

మిగతా 4 లో

# హెల్త్ సెక్యూరిటీ బిల్లు

## లోక్‌సభలో ప్రవేశ పెట్టిన నిర్మలమ్మ

4



**న్యూఢిల్లీ, డిసెంబరు 4:**

లోక్‌సభలో కేంద్ర ఆర్థికమంత్రి నిర్మలా సీతారామన్ హెల్త్ సెక్యూరిటీ సెస్, నేషనల్ సెక్యూరిటీ సెస్ బిల్లు 2025ను ప్రవేశపెట్టారు. రెండు ప్రయోజనాల రీత్యా కేంద్రం ఈ బిల్లును ప్రవేశపెట్టింది. ఒకటి ఆరోగ్య భద్రత, రెండు జాతీయ భద్రత ఈ రెండు అంశాలపై ఈ బిల్లును రూపొందించినట్లు సీతారామన్ తెలిపారు. ఆరోగ్యానికి హాని కలిగించే వస్తువులపైనే ఉదాహరణకు పాన్ మసాలా వంటి వస్తువులపై పన్ను విధించబడుతుందని ఈ బిల్లు ప్రవేశపెట్టిన సందర్భంగా నిర్మలాసీతారామన్ స్పష్టం చేశారు. కాగా, ఈ బిల్లును ప్రతిపక్ష ఎంపీలు వ్యతిరేకించారు. ప్రభుత్వం ధూమపానం చేసేవారిపై పన్ను విధిస్తుంటే.. ఢిల్లీ గాలి మాత్రం మరింత విషపూరితంగా ఉందని సిపిఐ(ఎం) ఎంపీ శివదాసన్ ఎద్దేవా చేశారు.



# హిడ్మాది బూటకపు ఎన్‌కౌంటర్

- హిడ్మాతో పాటు శంకర్‌కు చిత్రహింసలు
- చికిత్స కోసం విజయవాడకు వెళితే పట్టుకుని కాల్చివేత
- దండకారణ్య స్పెషల్ జోనల్ కమిటీ ప్రతినిధి వికల్ప్ ప్రకటన

2

## రాహుల్ గాంధీకి సుప్రీంలో ఊరట

- భారత ఆర్మీపై అనుచిత
- వ్యాఖ్యల కేసు
- ట్రయల్ కోర్టు చర్యలను నిలిపివేసిన సుప్రీం



4

## చురుకుగా జైషే ఉగ్రవాద కూటమి

- జోరుగా మహిళల రిక్రూట్‌మెంట్
- 500లకే గంటపాటు శిక్షణ
- పాక్‌కు సైనిక సమాచారం
- ఇద్దరిని అరెస్ట్ చేసిన గుజరాత్ ఏటీఎస్

4



## బీజాపూర్ ఎన్ కౌంటర్లో 18 మంది మృతి

- వివరాలు వెల్లడించిన డీఐజీ కమలోచన్ కశ్యప్

4



# గుర్తింపు కోసం నేను పనిచేయ..

- రాబోయే రోజుల్లో ప్రపంచాన్ని శాసించనున్న ఎఐ
- 2047 నాటికి మూడు ట్రిలియన్ల ఎకానమీకి ప్లాన్
- వేయికోట్ల రూపాయలతో స్టార్టప్‌లను ప్రోత్సహిస్తాం
- క్వాంటం టెక్నాలజీ'లో తెలంగాణను గ్లోబల్ లీడర్
- నీతి ఆయోగ్ క్వాంటం సదస్సులో భట్టి, శ్రీధర్ బాబు




**హైదరాబాద్, డిసెంబరు 4:**

రాబోయే రోజుల్లో ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ ఏఐ ప్రపంచాన్ని శాసిస్తుందని డిప్యూటీ సీఎం విక్రమార్క పేర్కొన్నారు. అయితే, తెలంగాణ 2047 నాటికి మూడు ట్రిలియన్ల ఎకానమీకి చేరుకోవాలని ప్లాన్ చేస్తున్నాం అని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క తెలిపారు. హైదరాబాద్ లో నిర్వహించిన క్వాంటం పవర్డ్ ఎకానమీ స్ట్రాటజీ కార్యక్రమంలో ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, ఐటీ శాఖ మంత్రి శ్రీధర్ బాబు పాల్గొన్నారు. ఈ సందర్భంగా భట్టి మాట్లాడుతూ.. క్వాంటం టెక్నాలజీ గురించి దేశం చర్చిస్తుంది.. దాని ఆవిష్కరణకి తెలంగాణను ఎంచుకున్నందుకు నీతి ఆయోగ్ కి ధన్యవాదాలు చెప్పుకొచ్చారు. డిజిటల్, టాలెంట్‌కి

మిగతా 2లో...



## ఇండిగో విమానానికి బాంబు బెదిరింపు

3

- హైదరాబాద్ విమానం అహ్మదాబాద్‌కు మళ్లింపు




## ఏసీబీ వలలో ల్యాండ్ రికార్డు ఏడీ శ్రీనివాస్

- దాదాపు వందకోట్ల ఆస్తుల గుర్తింపు

3

## పంచాయితీ రిజర్వేషన్లపై జోక్యం చేసుకోం

- పిటిషన్లపై హైకోర్టు స్పష్టీకరణ



3



3

## ఉద్యోగాల పేరిట ఎర

- సైబర్ క్రైమ్ ఉచ్చులో దింపడం మోసగాళ్ల ముఠా గుట్టు రట్టు

# హెల్త్ పేరిట 5 లక్షల కోట్ల లూటీ



- పాలసీ పేరుతో కాంగ్రెస్ భారీ భూ కుంభకోసం
- పారిశ్రామికవేత్తలకు భూములుకట్టబెట్టే కుట్రలు
- బిఆర్ఎస్ రాగానే ఈ పాలసీని రద్దు చేస్తాం
- ఎవరైనా పెట్టుబడి పెడితే నష్టపోక తప్పదు
- జీడిమెట్ల పారిశ్రామిక కారిడార్‌ను సందర్శించిన కేటీఆర్

3